W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

3-3-2025





## 21వ రోజుకు చేరిన సింగరేణి కాలుష్య వ్యతిరేక ధర్నా

### పనులను వదిలి ప్రాణాలు కాపాడుకునే పనిలో నిమగ్నమైన కాలనీవాసులు

మండల పరిధిలోని కిష్టారం గ్రామం అంబేద్కర్ నగర్ కాలనీలోని ఎస్సీ,బిసి వాసులు సింగరేణి కాలుష్యం బారి నుండి తమను కాపాడి తమ ప్రాణాలకు రక్షణ కల్పించాలని నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష 21వ రోజుకు చేరింది. దీనిలో భాగంగా కాలనీవాసులు తమకు జీవనాధారమైన పనులను వదిలి కాలుష్యం బారినపడిన తమ ప్రాణాలను రక్షించుకునే విషయంలో నిమగ్నమయ్యారు. రోజురోజుకు సభా ప్రాంగణం ఉగ్రరూపం దాలుస్తుంది.



06


05

## ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహా ప్రతిష్ట

### హాజరైన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్, ఎమెల్సీ మధుసూధనచారి
### సమాజ రుగ్మతలను ఎండగట్టి సంస్కర్త వీరబ్రహ్మేంద్రస్వామి

కారేపల్లిలో నూతనంగా నిర్మించిన పోతూలూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహా ప్రతిష్ట ఆదివారం ఘనంగా జరిగింది. ప్రముఖ వేదపండితులు దోనోజు పరిపూర్ణాచార్యులు ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు విగ్రహాలు, ధ్వజస్తంభానికి ప్రత్యేకు పూజలు నిర్వహించారు. ఆలయంలో విఘ్నేశ్వర, వాస్తు పూజ, ఆష్టదిక్పాలకులకు పూజలు చేసి బ్రహ్మమూర్తాన దేవతా విగ్రహాలను, ధ్వజస్తంభాన్ని భక్తులు హర్షా ధ్వనుల మధ్య ప్రతిష్ట జరిపారు.




04

# ప్రపంచాన్ని ఏకం చేసే మార్గం హిందూ ధర్మమే

### రాబోయే శతాబ్దం హిందూ శతాబ్దమే

- భారత వైపు ఆకర్షితమవుతున్న ప్రపంచ దేశాలు
- మానవజన్మ సార్థకత కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలి
- సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర కన్వీనర్ కీలక వ్యాఖ్యలు
- సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్



ప్రపంచాన్ని ఏకం చేసే సత్తా హిందూ ధర్మానిదేనని, రాబోయే శతాబ్దం హిందూ ధర్మం ఆధిపత్యం చాటే శతాబ్దంగా మారుతుందని సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ స్పష్టం చేశారు. సోమవారం ఖమ్మం నగర పరిధిలోని ధంసలాపురం శంభు లింగేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో సామాజిక సమరసతా వేదిక ఏడవ కుటుంబ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేదిక రాష్ట్ర కార్యదర్శి కీసర జైపాల్ రెడ్డి అధ్యక్షత వహించారు.

ఖమ్మం -మహా


02

## రమణ గుట్ట భూకబ్జా ఆరోపణలు

### ముస్తఫా బహిరంగ సవాల్

- ఒక్క అంగుళం భూమి ఆక్రమించినట్లు నిరూపిస్తే రాజకీయ సన్యాసం
- బీఆర్ఎస్ నేతల అవినీతి చరిత్ర తెలియని ప్రజలు లేరు!
- గత పాలనలో భూకబ్జా రాజ్యం నడిపింది ఎవరో స్పష్టంగా తెలుసు!
- తప్పుడు ఆరోపణలు మానుకోండి - ప్రజల తీర్పు కాంగ్రెస్‌కే!

రమణ గుట్ట భూకబ్జా ఆరోపణలపై యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు, 57వ డివిజన్ కార్పొరేటర్ రఫీదా భర్త ఎండి ముస్తఫా తీవ్రంగా స్పందించారు. ఆదివారం రమణ గుట్టలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ నేతలు కావాలనే తప్పుడు ఆరోపణలు చేస్తూ, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

FOLLOW: @ANNTELUGU
3-3-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# చర్లలో కరకట్ట నిర్మాణంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

## బీఎస్పీ నియోజక వర్గ అధ్యక్షులు కొండా చరణ్

**చర్ల, మహా:** చర్ల మండల కేంద్రంలోని బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో మండల ముఖ్య నాయకుల సమావేశం మండల అధ్యక్షులు కొండా కౌశిక్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బహుజన సమాజ్ పార్టీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చేపట్టిన సీతమ్మ సాగర్ ప్రాజెక్ట్ నిర్మాణం కారణంగా సాగు చేసుకునే వందలాది ఎకరాల భూములు సీతమ్మ సాగర్ ప్రాజెక్టులో మునిగిపోతున్నాయని గతంలోనే రైతులు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు, రాస్తారోకోలు, స్థానిక అధికారులకు వినతి పత్రాలు, ఇచ్చి ఉన్నామన్నారు. ఒకప్పుడు కూలీలుగా దొరల దగ్గర కొనసాగిన వీరు నేడు రైతులుగా మారారంటే దానికి ప్రధాన కారణం కోరెగడ్డ భూములేనని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన నష్టాన్ని ప్రస్తుతం కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం చెయ్యొద్దన్నారు. ప్రస్తుతం అధికారంలో కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం, గత టిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సీతమ్మసాగర్ ప్రాజెక్టు నిర్మాణాన్ని కొనసాగిస్తారా, లేక నిలుపుదల చేస్తారా, అనే అంశం పై ఈ ప్రాంత ప్రజలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.కరకట్ట పనులు కొనసాగని యెడల దశాబ్దాలు గా సాగులో ఉన్న కోరెగడ్డ భూములకు ప్రభుత్వం హక్కు పత్రాలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇట్టి విషయం పై రైతులకు స్పష్టత లేక పలు అనుమానాలతో భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. గత ప్రభుత్వ మాదిరి కరకట్ట పనులు కొనసాగిస్తే ప్రతి రైతుకు తన కోల్పోతున్న భూమి నష్టపరిహారాన్ని చెల్లించాలని తద్వారా జీవన ఉపాధిని రైతులకు,కూలీలకు, కల్పించాలని ఆయన ప్రభుత్వాని కోరారు.కోరెగడ్డ భూమిపై ఆధార పడి జీవిస్తున్న ప్రజలకు అన్యాయం జరిగితే బీఎస్పీ పార్టీ చూస్తూ ఊరుకోదని బాదిత ప్రజానీకాన్ని ఐక్యంచేసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి, చర్ల మండల పార్టీ ఇంచార్జ్ సామల ప్రవీణ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు చెన్నం మోహన్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఏకుల వెంకటేశ్వర్లు,పున్నారావు, తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి: సిఐటియు

**మహా భద్రాచలం:** అసంఘటిత కార్మికులందరికీ కనీస వేతన చట్ట ప్రకారం 26వేల రూపాయలు ఇవ్వాలని సిఐటియు భద్రాచలం పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆదివారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిఐటియు తలపెట్టిన కరపత్ర ప్రచార క్యాంపెయన్ ను పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ, బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ కార్మిక వ్యతిరేక ప్రభుత్వంగా నిలిచిందని ఆరోపించారు. ఈనెల 1వ తేదీ నుండి ఏడో తేదీ వరకు సిఐటియు ఆధ్వర్యంలో అన్ని కార్మిక కూడళ్ళ వద్ద కరపత్రం ద్వారా ప్రచార క్యాంపియన్ నిర్వహిస్తున్నామని అనంతరం పోరాటాలను రూపొందిస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను వీడి కార్మిక హక్కులను కాపాడేందుకు కృషి చేయకపోతే భవిష్యత్తులో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు అప్పారి రాము అనుకోరు మధుసూదన్ రమాదేవి మమత రమేష్ జాకి వేణు తదితరులు పాల్గొన్నారు





# రమణ గుట్ట భూకబ్జా ఆరోపణలు

## ముస్తఫా బహిరంగ సవాల్

ఒక్క అంగుళం భూమి ఆక్రమించినట్లు నిరూపిస్తే రాజకీయ సన్యాసం

బీఆర్ఎస్ నేతల అవినీతి చరిత్ర తెలియని ప్రజలు లేరు!

గత పాలనలో భూకబ్జా రాజ్యం నడిపింది ఎవరో స్పష్టంగా తెలుసు!

తప్పుడు ఆరోపణలు మానుకోండి

ప్రజల తీర్పు కాంగ్రెస్‌కే!"

**ఖమ్మం - మహా:** రమణ గుట్ట భూకబ్జా ఆరోపణలపై యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు, 57వ డివిజన్ కార్పొరేటర్ రఫీదా భర్త ఎండి ముస్తఫా తీవ్రంగా స్పందించారు. ఆదివారం రమణ గుట్టలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ, బీఆర్ఎస్ నేతలు కావాలనే తప్పుడు ఆరోపణ లు చేస్తూ, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. తనపై చేసే నిరాధార ఆరోపణలు తిప్పికొట్టిన ఆయన, "నాకు ఒక్క అంగుళం భూమి ఆక్రమించినట్లు నిరూపిస్తే రాజకీ య సన్యాసానికి సిద్ధం" అంటూ బహిరంగ సవాల్ విసిరారు.

### "బీఆర్ఎస్ నేతల తప్పుడు ఆరోపణలు

"నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్న నేతలు, నిజంగా రమణ గుట్ట భూకబ్జాలపై విచారణ జరిపిస్తే, అసలు దోషులు ఎవరో స్పష్టంగా తెలుస్తుంది. గత పాలనలో కబ్జా రాజ్యం నడిపినవారికి ఇప్పుడు మేమే లక్ష్యమా?" అంటూ ముస్తఫా ఆగ్రహం వ్యక్తం చేశారు.

### దొంగే దొంగ అన్నట్లు బీఆర్ఎస్ నేతల ఆరోపణలు

"తమ హయాంలో భూకబ్జాలు చేసిన నేతలే ఇప్పుడు మాపై ముద్ర వేసే ప్రయత్నం చేస్తున్నారు. నిజానికి, ప్రజలను భయపెట్టి భూములు లాక్కోవడం బీఆర్ఎస్ నేతలకు కొత్తేమీ కాదు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శక పాలన అందిస్తుండటంతో, ప్రజల మద్దతు కోల్పోయిన వారు మాపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు" అని ముస్తఫా పేర్కొన్నారు.

### తప్పుడు ప్రచారాలకు కాంగ్రెస్ వెనక్కి తగ్గదు

"బీఆర్ఎస్ పాలనలో భూకబ్జాలు చేసినవారు, అక్రమ లావాదేవీలు జరిపినవారు, ప్రజల భూములు దోచుకున్నవారు - ఇప్పుడు నాపై బురదజల్లే హక్కు వారికెలా ఉంటుంది? నిజం మాట్లాడటం మాకు నేరమా? తప్పుడు ఆరోపణలు మానుకోండి, లేకపోతే ప్రజల తీర్పు ఎంత తీవ్రమైనదో మీకే అర్థమవుతుంది" అని ముస్తఫా హెచ్చరించారు.

### నిజం చెప్పే ధైర్యం కాంగ్రెస్‌ది

"మా పాలన పారదర్శకంగా సాగుతుంది. న్యాయమైనది, ప్రజలకు మేలు చేసే విధంగా జరుగుతుంది. కానీ కొందరు కావాలనే అసత్య ప్రచారాలు చేస్తున్నారు. ప్రజలు ఎవరి మాటలు నిజమో, ఎవరు అసత్య ప్రచారం చేస్తున్నారో తేల్చి చెప్పే రోజు వస్తుంది" అని ముస్తఫా స్పష్టం చేశారు.

### ప్రజల తీర్పు కాంగ్రెస్‌కే!

"తప్పుడు ఆరోపణలు చేసి, అసత్య ప్రచారాలు నడిపినా ప్రజలు మిమ్మల్ని నమ్మరు. రాబోయే రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెపుతారు. సత్యం ఎప్పుడూ గెలుస్తుంది, ప్రజల తీర్పు ఖచ్చితంగా కాంగ్రెస్‌కే ఉంటుందని" ముస్తఫా ధీమా వ్యక్తం చేశారు.

# 21వ రోజుకు చేరిన సింగరేణి కాలుష్య వ్యతిరేక ధర్నా



**సత్తుపల్లి, మార్చి 2: మహా:**మండల పరిధిలోని కిష్టారం గ్రామం అంబేద్కర్ నగర్ కాలనీలోని ఎస్సీ,బిసి వాసులు సింగరేణి కాలుష్యం బారి నుండి తమను కాపాడి తమ ప్రాణాలకు రక్షణ కల్పించాలని నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష 21వ రోజుకు చేరింది. దీనిలో భాగంగా కాలనీవాసులు తమకు జీవనాధారమైన పనులను వదిలి కాలుష్యం బారినపడిన తమ ప్రాణాలను రక్షించుకునే విషయంలో నిమగ్నమయ్యారు. రోజురోజుకు సభా ప్రాంగణం ఉగ్రరూపం దాలుస్తుంది. మా ప్రాణాలకు ముప్పు కలుగుతుంది మహాప్రభు అని ముక్తకంఠంతో మొత్తుకున్న తమ గోడు సింగరేణి యాజమాన్యం పెడచెవిన పెడుతుందని కాలనీవాసులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అనుమతులు లేని "సైకో" బంకర్ ను తమ కాలనీ సమీపాన నిర్మించి కాలనీ ప్రజల ప్రాణాలు బలి తీస్తున్న సింగరేణి యాజమాన్యం వేడుక చూస్తుందని ఆరోపించారు. కమిటీ సభ్యులు మారోజు శ్రీను, పాలకుర్తి నాగేశ్వరరావు, మారోజు నాగేశ్వరరావు, కడారి మదిన, పాలకుర్తి ప్రభుదాసు, పాలకుర్తి ప్రభాకర్, వాడపల్లి కోటేశ్వరరావు, కిష్టపాటి కోటిరెడ్డి, కొత్త సాంబయ్య, రాజిని చంద్రం, కొండా నాగరత్నం, వాడపల్లి నాగమణి, వాడపల్లి అరుణ, షేక్ జాన్ బి, రామాల నాగమణి, తాళ్ల కవలమ్మ, పాలకుర్తి ప్రవీణ్, బరగడ నరేంద్ర, తాళ్ల నాగేంద్ర, మారోజు మారీశ్వరరావు పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

# పోలీసుల క్రూరత్వం

## లారీచార్జీ తట్టుకోలేక యువకుడి ఆత్మహత్యాయత్నం!

- ఖాకీల కర్కశత్వానికి లారీ డ్రైవర్ బలయ్యాడా?
- జీవన్ కుమార్ వెన్నెముక విరిగేలా మోసిన లాఠీలు
- ప్రాణాపాయ స్థితిలో చికిత్స
- న్యాయం కోసం రగిలిపోతున్న కుటుంబం

**పెనుబల్లి,మార్చ్ 02, మహా:** ఖమ్మం జిల్లా వీఎం బంజర పోలీస్ స్టేషన్ దగ్గర జరిగిన అమానవీయ ఘటన ప్రస్తుతం పెద్ద ఎత్తున చర్చనీయాంశమైంది. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డాడన్న కారణంతో లారీ డ్రైవర్ కట్టకూరి జీవన్ కుమార్‌పై పోలీసులు విచక్షణారహితంగా దాడి చేశారు. లాఠీలతో మోసిన తన్నులు, కాలితో తంతూ దేహాన్ని నరకటమే కాకుండా, అతనిపై హృదయపిండం తట్టుకోలేని విధంగా దాడి చేశారు.



### భయంతో స్టేషన్ భవనం
### పైనుంచి దూకిన బాధితుడు

పోలీసుల చేతుల్లో దారుణంగా కొట్టించుకున్న జీవన్ కుమార్ ఆ బాధను తట్టుకోలేక, ఆత్మహత్య చేసుకోవాలనే స్థితికి చేరుకున్నాడు. స్టేషన్ భవనం పైకి వెళ్లి, ఒక్కసారిగా కిందకి దూకి మృత్యువును ఆహ్వానించుకున్నాడు. ఈ ఘటనతో స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. తీవ్రంగా గాయపడిన అతడిని పోలీసులు తొలుత ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

### సమస్య పరిష్కారమయ్యిందా?
### పోలీసుల వాదనలో వక్రీకరణ

జీవన్ కుమార్ పరిస్థితి విషమంగా మారిన తర్వాతే పోలీసులు సన్నాహాలు ప్రారంభించారు. అయితే, ఈ ఘటనపై వారు అందిస్తున్న వివరణలు ఒకదానికొకటి పొంతనలేని విధంగా ఉన్నాయి. తొలుత దాడి జరగలేదని చెబుతూనే, ఆ తర్వాత ప్రత్యక్ష సాక్షుల వాదనలతో పోలీసుల కథనం మారిపోతోంది.

### కుటుంబం కన్నీరుమున్నీరుగా-
### మా కొడుకును బ్రూటల్‌గా కొట్టారు!

జీవన్ కుమార్ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "మా బిడ్డను పోలీసులు నరికి వేసారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఉన్నాడనుకుంటే చట్టబద్ధంగా చర్య తీసుకోవాలి కానీ, ఈ విధంగా కొట్టి చంపడం ఏ న్యాయం?" అంటూ ఆవేదన చెందుతున్నారు. తల్లిదండ్రుల గుండెల్లో గుబులు రేపిన ఈ ఘటనకు సమాధానం చెప్పాల్సింది ఎవరు?

### పోలీసుల దాష్టీకాన్ని ఖండిస్తున్న
### వామపక్ష పార్టీలు, సామాజికవేత్తలు

ఈ ఘటనపై ప్రజలు పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు తమ అధికారాన్ని అడ్డుపెట్టుకుని అమాయకులను కొట్టి చంపే హక్కు ఎవరు ఇచ్చారని ప్రశ్నిస్తున్నారు. స్థానిక సామాజిక ఉద్యమకారులు, వామపక్ష నేతలు ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, బాధ్యులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

### రక్షకులా? భక్షకులా?

అధికార పరంగా విచారణ పేరుతో ఈ కేసును మౌనంగా ముగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. పోలీసులు, అధికార యంత్రాంగం మౌనంగా ఉంటే, న్యాయం ఎవరికి? ప్రజలు ఇప్పుడు న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్నారు. ఈ దారుణ ఘటనలో నిజమైన నిందితులు శిక్ష అనుభవిస్తారా? లేక మరోసారి సామాన్యుడి నెత్తిన న్యాయవ్యవస్థ వైఫల్యం బాదుతుందా?



# సంకుచిత రాజకీయాలు పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి

**బోనకల్,మార్చి 2,మహా :** ప్రజల మధ్య అనైక్యత పెంచి దోపిడీ చేస్తున్న సంకుచిత రాజకీయాలు పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని సిపిఎం జిల్లా నాయకులు బండారు రమేష్ తెలిపారు.బాగుండడం అంటే బాగా డబ్బు ఉండడం కాకూడదని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు.ఆదివారం మష్టికుంట్ల గ్రామంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో జరిగిన యువ సమ్మేళనం విజయవంతం అయ్యింది. ఈ సందర్భంగా ఇంప్రూవ్ యువర్ డే అనే క్లాస్ ను పల్లా కొండలరావు, జీవితం – రాజకీయాలు అనే క్లాస్ ను బండారు రమేష్ బోధించారు.తొలుత పల్లా కొండలరావు మాట్లాడుతూ ప్రకృతిని ప్రజలను కాపాడుకునే విధంగా ప్రతి మనిషి పని చేయాలన్నారు.చెత్తని వదిలించుకోవడం, చేస్తున్న మంచి పనిలో నైపుణ్యం పెంచుకోవడం ద్వారా మిగిలే సమయాన్ని కొత్త మంచి పనులు నేర్చుకోవడం కోసం కేటాయించాలన్నారు. ప్రతి రోజూ ఇలా చేయడం ద్వారా ప్రతి మనిషి తనలో దాగి ఉన్న అద్భుతమైన మనిషిని ఆవిష్కరించే ప్రయత్నం చేయాలన్నారు. వ్యక్తిగతంగా, ఆర్థికంగా,కుటుంబ పరంగా,సమాజపరంగా,ప్రకృతి పరంగా చైతన్యంతో బాధ్యతగా ప్రవర్తించేలా ఎదగాలన్నారు. బండారు రమేష్ మాట్లాడుతూ మతం పేరుతో ప్రజలను మూఢత్వం వైపు చూసేలా,మతాన్ని రాజకీయాలకు వాడుకునే వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.శ్రమ ద్వారా జరుగుతున్న ఉత్పత్తి, సంపదలో ప్రజలకు తగిన వాటా రావడం లేదన్నారు. సంపద పంపిణీలో అసమానతలను రూపుమాపే స్వచ్ఛమైన రాజకీయాలకు యువత మద్దతివ్వాలని కోరారు. రాజకీయాలపట్ల అప్రమత్తంగా లేకపోతే ప్రజలు మరింతగా నష్టపోతారని తెలిపారు. పిల్లలమర్రి వెంకట అప్పారావు అధ్యక్షులుగా వ్యవహరించారు. సిపిఎం బోనకల్ మండల కార్యదర్శి కిలారు సురేష్, గ్రామ మాజీ సర్పంచ్ కొంగర వెంకట నారాయణ, కందికొండ శ్రీనివాసరావు,అప్పాచారి తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి



**నెలకొండపల్లి, మార్చి 2 మహా :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే మిర్చి బోర్డు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ వద్ద చేపట్టిన రైతుల మహాధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని ముజ్జుగూడెం, అనాసాగరం తదితర గ్రామాల్లో రైతులు ఏర్పాటు చేసిన మిర్చి కల్లాలను సందర్శించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది మిర్చి సాగు చేసిన రైతులకు చీడపీడల ఉధృతితో తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. ఫలితంగా దిగుబడులు పూర్తిగా తగ్గిపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. అరకొరగా పండిన మిర్చి పంటను మార్కెట్లో వ్యాపారులు మద్దతు ధరలు ఇవ్వకుండా అనేక కొర్రీలు పెట్టి రైతులను నిలువునా దోచుకుంటున్నారన్నారు. ఒకవైపు పంట దిగుబడును తగ్గడానికి తోడు పండిన పంటకు సైతం సరైన గిట్టుబాటు ధరలు లేకపోవడంతో చేసిన అప్పులు తీర్చలేక తీవ్ర మానసిక వేదనకు గురై రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం నాయకులు మారుతి కొండలరావు, యడ్ల తిరుపతిరావు, దండా సూర్యనారాయణ, దండ సత్యనారాయణ, దండ సైదారావు, నూకల కృష్ణయ్య, దండ హనుమంతరావు, మిర్చి రైతులు ఏటుకూరి రమేష్, సిరికొండ వీరయ్య, మన్నె శ్రీనివాస్ రావు, దండా శివ తదితరులు పాల్గొన్నారు.

# మిర్చికి గిట్టుబాటు ధర కల్పించాలి



**కారేపల్లి, మహా:** మిర్చి పంటకు పురుగు, నల్లి, దోమ సోకి పెట్టుబడి పెరిగి, దిగుబడి తగ్గిందని ఈ దశలో ధర పడిపోవటంతో రైతు నిరాశా నిస్పృహతో కొట్టుమిట్టాడుతున్నాడని సీపీఐ(ఎం) జిల్లాకమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వర రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం సీపీఐ(ఎం) బృందం కారేపల్లి మండలంలో మిర్చి పంటలు, కల్లాలను పరిశీలించారు. ఈసం దర్భంగా సీపీఐ(ఎం) నేత నాగేశ్వరరావు మాట్లా డుతూ మిర్చికి ధర లేక రైతు దివాళ పరిస్థితిలో ఆదుకోవల్సిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టనట్లు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు.

# ప్రపంచాన్ని ఏకం చేసే మార్గం హిందూ ధర్మమే

- రాబోయే శతాబ్దం హిందూ శతాబ్దమే
- భారత వైపు ఆకర్షితమవుతున్న ప్రపంచ దేశాలు
- మానవజన్మ సార్థకత కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలి
- సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర కన్వీనర్ కీలక వ్యాఖ్యలు
- సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్






**ఖమ్మం %-% మహా, మార్చి 2:** ప్రపంచాన్ని ఏకం చేసే సత్తా హిందూ ధర్మానిదేనని, రాబోయే శతాబ్దం హిందూ ధర్మం ఆధిపత్యం చాటే శతాబ్దంగా మారుతుందని సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ స్పష్టం చేశారు. సోమవారం ఖమ్మం నగర పరిధిలోని ధంసలాపురం శంభు లింగేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో సామాజిక సమరసతా వేదిక ఏడవ కుటుంబ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేదిక రాష్ట్ర కార్యదర్శి కీసర జైపాల్ రెడ్డి అధ్యక్షత వహించారు.

## భారతదేశం - ప్రపంచానికి మార్గదర్శి

భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలు, కుటుంబ వ్యవస్థ ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అప్పాల ప్రసాద్ వివరించారు. రాజసూయ యాగంలో శ్రీకృష్ణుడు ఎంగిలి అన్నాన్ని అంగీకరించడం, ఏకపత్నీవ్రతాన్ని పాటించిన శ్రీరామచంద్రుడు దేశానికి గౌరవాన్ని తీసుకురావడం వంటి విశేషాలను ఆయన గుర్తుచేశారు.

## వేదాల విలువలు - భారతీయ ధర్మ సార్వత్రికత

భారతదేశం వేద సంప్రదాయాలను అనుసరిస్తున్న ఏకైక దేశమని, ప్రపంచ దేశాలు ఈ విలువలను గౌరవిస్తున్నాయని ప్రసాద్ చెప్పారు. "అదృష్టం కలిసివస్తేనే ధనం సంపాదించగలం. కానీ, సంస్కారం, ధర్మం లేనిచోట ధనం నిలవదు" అని హిందూ ధర్మం చెబుతుందని ఆయన వివరించారు.

## రాబోయే శతాబ్దం - హిందూ ధర్మానికి ప్రాధాన్యత

"భవిష్యత్తు శతాబ్దం హిందూ ధర్మానిదే" అని ప్రసాద్ స్పష్టంగా తెలిపారు. భగవంతుని చేరువలో ఉంటూ నిత్య ధర్మాచరణ చేయాలని, భగవంతుని నామస్మరణ ద్వారా ఆధ్యాత్మికంగా ఎదగాలని ఆయన సూచించారు. "భారతీయత అంటే కేవలం భౌగోళిక పరిధి మాత్రమే కాదు, అది మన ఆధ్యాత్మిక జీవన విధానం" అని పేర్కొన్నారు.

## కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు

ఈ సభలో సామాజిక సమరసతా వేదిక జిల్లా అధ్యక్షులు బోయినపల్లి కోటిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మోహన్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు యలమందల మధు, కొండేటి గోపి, యార్లగడ్డ రాఘవ, జిల్లా ఉపాధ్యక్షులు తీగ రాములు, జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు శ్రీదేవి, డాక్టర్ మారుతి బాబు, అఖిల భారత అయ్యప్ప భక్త మండలి అధ్యక్షులు తాండ్ర రాంప్రసాద్, టీటీడీ ధర్మ ప్రచార పరిషత్ జిల్లా కోఆర్డినేటర్ రామకృష్ణారెడ్డి, దొండపాటి శ్రీనివాసరావు, సాయికుమార్, ప్రభాకర్ రెడ్డి, తిరుపతిరావు, జిల్లా కళాకారుల అధ్యక్షులు బొమ్మగాని నవీన్, ఆలయ కమిటీ చైర్మన్ మేడ నరేంద్ర రెడ్డి, వేదిక నగర కమిటీ నాయకులు నూకల మోహన్ కృష్ణ, ఎస్సీ పరిరక్షణ సమితి కన్వీనర్ శ్రావణ్ కుమార్, ఎస్సీ ఎస్టీ హక్కుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కురసం రవీంద్రబాబు పాల్గొన్నారు.




## స్వామి వివేకానంద ప్రభావం.. భారతీయ ధర్మ ప్రాచుర్యం

స్వామి వివేకానంద ప్రసంగాలకు ప్రపంచవ్యాప్తంగా విశేష స్పందన లభించిందని, ఆయన సందేశాల ద్వారా అనేక దేశాలు భారతీయ ధర్మాన్ని అవలంబిస్తున్నాయని ప్రసాద్ తెలిపారు. భగవంతుని సాక్షాత్కారం చేసిన నాగసాధువులు, రామకృష్ణ పరమహంస, స్వామి వివేకానందలు హిందూ ధర్మానికి బ్రహ్మరథం పట్టారని వివరించారు.

## సాంస్కృతిక నాశనానికి మహిళలు అప్రమత్తం కావాలి

మగవారు మద్యాన్ని మానుకోవాలని, మహిళలు సీరియల్స్ చూడటం తగ్గించాలని ఆయన పిలుపునిచ్చారు. "సీరియల్స్ మన సంస్కృతిని నాశనం చేస్తున్నాయి. కుటుంబ వ్యవస్థలో చిక్కులు తలెత్తేలా చేస్తున్నాయి. అందువల్ల సీరియల్స్‌కు దూరంగా ఉండాలి" అని ప్రసాద్ అన్నారు. కార్యక్రమంలో భాగంగా నగర పరిధిలోని 16వ డివిజన్ పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు అందజేయడం జరిగింది. వారి సేవలను గుర్తించి ఘనంగా సత్కరించారు.



FOLLOW: @ANNTELUGU
3-3-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



## ప్రకాష్ నగర్‌లో చలివేంద్రం ఏర్పాటు

**ఖమ్మం సిటీ , మార్చి 2 ,మహా:** ఖమ్మం నగరంలో ప్రకాష్ నగర్ ప్రొఫెసర్ జయశంకర్ పార్క్ ఎదుట చలివేంద్రాన్ని ప్రముఖ వైద్యులు శీలం పాపారావుతో కలిసి 29వ డివిజన్ కార్పొరేటర్ కొప్పెర ఉపేందర్ ప్రారంభించారు . ఈ సందర్భంగా కార్పొరేటర్ ఉపేందర్ మాట్లాడుతూ.. ఇటీవల మరణించిన హెడ్ కానిస్టేబుల్ సైదేశ్వర్ రావు గుర్తుగా కుమారుడు చైతన్య సాయి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు . రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో దడల రఘు , చింతల వెంకన్న , అందెల సాయి , పత్తికొండ శ్రీను , ఆవుల ఉపేందర్ , మంగ , చైతన్య , సాయి , ధనలక్ష్మి , రఘుపతీ , సైదన్న రావు , ఎం.కె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల క్రీడా సాంస్కృతిక ఉత్సవాలు విజయవంతం కావాలి

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం సిటీ, మార్చి 02, మహా:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 16 నుండి 18 వరకు సూర్యాపేట జిల్లా కోదాడ లో జరగనున్న రాష్ట్ర స్థాయి క్రీడా సాంస్కృతిక ఉత్సవాలకు సంబంధించిన బ్రోచెర్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం లోని తన నివాసంలో ఆదివారం విడుదల చేసారు . ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల లో మానసిక ఉల్లాసం కోసం ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సూర్యాపేట జిల్లా శాఖ , కోదాడ శాఖ లను అభినందించారు . ఈ క్రీడా సాంస్కృతిక ఉత్సవాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ళ సీతారామయ్య , రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబు , ఖమ్మం జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య , ప్రధాన కార్యదర్శి మేధర మెట్ల సుబ్బయ్య , సూర్యాపేట జిల్లా శాఖ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి బి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## గందరగోళంగా కాంగ్రెస్ పాలన



**కారేపల్లి, మహా:** తెలంగాణలో కాంగ్రెస్ పాలన గందర గోళంగా మారిందని మాజీ శాససభ స్పీకర్ ఎమ్మెల్సీ సిరికొండ మధుసూధనాచారి విమర్శించారు. ఆదివారం కారేపల్లి వచ్చిన ఆయన బీఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈసందర్భంగా ఉద్యమకారుడు జడల వెంకటేశ్వర్లు ఇంట్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పాట్కైన తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ దేశం గర్వించే విధంగా అభివఅద్ధి చేసి చూపించారన్నారు. విద్యా, వైద్యం, వ్యవసాయరంగాలకు పెద్దపీట వేసి అభివృద్ధి, సంక్షేమానికి లోటు లేకుండా చేసారన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామి అమలుకావటం లేదన్నారు. పాలించటంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని దీనికి ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకత నిదర్శనమన్నారు. రైతులకు రుణామాఫీ చేయలేదు, రైతు భరోసా ఇవ్వలేదు. కూలీలకు ఇందిరమ్మ భరోసా అంటూ మండలానికి ఒక గ్రామానికి ఇచ్చి ఇచ్చామని చెప్పుకుంటున్నారని విమర్శించారు. రైతులకు గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నా పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ హామీలును అమలయ్యేంతవరకు బీఆర్ఎస్ పోరాటాలు చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు షేక్ గౌసుద్దీన్, నాయకులు డొంకెన రవీందర్, పిల్లి వెంకటేశ్వర్లు, పుచ్చకాయల ఉదయ్‌కిరణ్, గంగరబోయిన సత్యం, వెగ్గళం రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహా ప్రతిష్ట

### హాజరైన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్, ఎమెల్సీ మధుసూధనచారి

### సమాజ రుగ్మతలను ఎండగట్టి సంస్కర్త వీరబ్రహ్మేంద్రస్వామి

**కారేపల్లి, మహా:** కారేపల్లిలో నూతనంగా నిర్మించిన పోతూలూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహా ప్రతిష్ట ఆదివారం ఘనంగా జరిగింది. ప్రముఖ వేదపండితులు దోనోజు పరిపూర్ణాచార్యులు ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు విగ్రహాలు, ధ్వజస్తంభానికి ప్రత్యేకు పూజలు నిర్వహించారు. ఆలయంలో విఘ్నేశ్వర, వాస్తు పూజ, అష్టదిక్పాలకులకు పూజలు చేసి బ్రహ్మమూర్తాన దేవతా విగ్రహాలను, ధ్వజస్తంభాన్ని భక్తులు హర్షాధ్వనుల మధ్య ప్రతిష్ట జరిపారు. అలయం ప్రాంగణంలో శ్రీ అంజనేయస్వామి విగ్రహాన్ని ప్రముఖ వ్యాపారి దుగ్గినేని చంద్రశేఖర్ దంపతులు పూజలు నిర్వహించి అవిష్కరించారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ అధ్వర్యంలో అన్నప్రసాదాన్ని కార్యక్రమాన్ని నిర్వహించారు. హాజరైన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు కారేపల్లిలో జరిగిన పోతులూరి వీరబ్రహ్మంద్రస్వామి విగ్రహా ప్రతిష్టకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్, మాజీ శాసన సభ స్పీకర్ ఎమ్మెల్సీ మధుసూదనాచారి లు వేరువేరుగా హాజరై అలయం, యాగశాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను ఆలయ కమిటీ ఘనంగా సన్మానించింది. ఈసందర్భంగా ఎమ్మెల్సీ మధుసూధనాచారి మాట్లాడుతూ అంట రానితనం వంటి సామాజిక రుగ్మతలను ఎండగట్టిన సంస్కకర్త పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి అని కొనియాడాకు. తన శిష్యులుగా కుల, మతాలకు అతీతంగా చేర్చుకోని మనుషులంత ఒకటే అని చాటిచెప్పారన్నారు. భౌగోళికంగా జరగబోయే సంఘనలు లెక్కలు కట్టి ముందే హెచ్చరించి కాలజ్ఞాని వీరబ్రహ్మేంద్ర స్వామి అని ఆయన అందరికి స్ఫూర్తి కర్త అని అన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తుమ్మోజు రామమ్మూర్తి, వేములూరి కోటాచారి, అద్దంకి నాగేశ్వరరావు, పోలోజు నర్సయ్య, అబ్బనపురి వెంకటేశ్వర్లు, తాటికొండ వెంకటాచారి, అనంతారపు వెంకటాచారి, వెగ్గళం పుల్లాచారి, కాంగ్రెస్ నాయకులు తలారి చంద్రప్రకాశ్, పగడాల మంజుల, ఇమ్మడి తిరుపతిరావు, బానోత్ దేవ్లానాయక్, అడ్డగోడ ఐలయ్య, మేదరి వీరప్రతాప్(టోనీ), పెద్దబోయిన ఉమాశంకర్, మల్లెల నాగేశ్వరరావు, పొలగాని శ్రీనివాస్, కడియాల సుధాకర్, ఇమ్మడి రమాదేవి, హేమలత తదితరులు పాల్గొన్నారు.







FOLLOW: @ANNTELUGU
3-3-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# ఐకెపి వ్యవస్థ నియంతృత్వ పాలన

## పేసా చట్టం అమలుకు అడ్డుగోడగా ఐకెపి శాఖ

- గ్రామసభ తీర్మానం లేకుండానే టీ స్టాళ్ల నిర్మాణం
- పంచాయతీ చట్టాన్ని అపహాస్యం చేస్తున్న అధికారులు
- రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు గిరిజనుల గట్టి పోరాటం

**కామేపల్లి - మహా:** తెలంగాణ ప్రభుత్వ విధానాలకు విరుద్ధంగా, ఐకెపి వ్యవస్థ పాలన ఓ నియంతృత్వ ధోరణిగా మారిందని కామేపల్లి మండల గిరిజనులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో పేసా చట్టం అమలు చేయాల్సిన తరుణంలో, గ్రామస్థుల న్యాయమైన హక్కులను కాదని, ఐకెపి అధికారులు స్వచ్ఛందంగా వ్యవహరిస్తుండటం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. పంచాయతీ విస్తరణ చట్టాన్ని పూర్తిగా ఉల్లంఘిస్తూ, గ్రామసభలు లేకుండానే అభివృద్ధి పనులన్నీ తమంతట తామే అమలు చేస్తున్న ఐకెపి శాఖ తీరును గ్రామస్థులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. గిరిజన హక్కులను పరిరక్షించేందుకు కేంద్రం అమలు చేసిన పేసా చట్టాన్ని పట్టించుకోకుండా, ఐకెపి వ్యవస్థ గిరిజనులకు ప్రత్యేకంగా ఉండాల్సిన హక్కులను కాలరాస్తోందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఐకెపి మహిళా సంఘాల అభివృద్ధికి మద్దతుగా ఉండాల్సినందున, ఆర్థిక ప్రోత్సాహకాలను పారదర్శకంగా నిర్వహించాలి. కానీ, కామేపల్లి మండలంలో మాత్రం ఈ శాఖ పూర్తిగా పంచాయతీ చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తూ, స్థానిక అధికారుల ఇష్టానుసారంగా నడుస్తోందని గ్రామస్థులు చెబుతున్నారు.

అనుమతుల్లేకుండానే టీ స్టాళ్ల నిర్మాణం – ఐకెపి ఐకెపి కార్యాలయం ఎదుట రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఆర్థికాభివృద్ధి ప్రోత్సాహకంగా టీ స్టాళ్లను ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకుంది. అయితే, ఈ నిర్ణయం పూర్తిగా పంచాయతీ చట్టానికి, పేసా నిబంధనలకు విరుద్ధంగా తీసుకోవడం గిరిజనుల ఆగ్రహానికి కారణమైంది. గ్రామసభలో చర్చించకుండా, ప్రజా ప్రతినిధుల అనుమతి లేకుండా, రెవెన్యూ శాఖ, గ్రామపంచాయతీ అధికారుల అనుమతి తీసుకోకుండా, ఐకెపి అధికారులు గుట్టు చప్పుడు కాకుండా నిర్మాణం చేపట్టారు. గ్రామసభ అనుమతి లేకుండా ఏ పనులు చేపట్టినా అవి చట్టపరంగా చెల్లవు. కానీ, ఐకెపి శాఖ పేసా చట్టాన్ని పూర్తిగా విస్మరించి, గిరిజనులకు స్వయం ప్రతిపత్తి కల్పించే హక్కులను కాలరాస్తోందని గ్రామ నాయకులు ఆరోపిస్తున్నారు. "ప్రభుత్వం రూపొందించిన చట్టాలను పాటించకుండా, అధికారులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే గ్రామసభల ద్వారా వారిని ప్రశ్నించాల్సిన అవసరం వచ్చింది" అని గిరిజన సంఘాలు హెచ్చరిస్తున్నాయి. ఈ అక్రమ చర్యలపై గిరిజన సంఘాలు, గ్రామ పెద్దలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, అధికారులను వెంటనే సమన్వయంతో పనిచేయాలని డిమాండ్ చేశారు. పేసా చట్టాన్ని గౌరవించి, గ్రామసభ నిర్ణయాలను పాటించి, లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టి, అర్హులైన వారికి మాత్రమే కేటాయింపులు జరపాలని, రాజ్యాంగ హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని వారు స్పష్టం చేస్తున్నారు.

### ఐకెపి అధికారుల తీరుపై ప్రభుత్వ స్పష్టత అవసరం

ఐకెపి శాఖ వ్యవహారశైలి ప్రభుత్వ విధానాలకు పూర్తి విరుద్ధంగా మారిందని గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి. "గ్రామస్థుల అభిప్రాయం లేకుండా, గ్రామసభ తీర్మానం లేకుండా అభివృద్ధి పనులను కొనసాగిస్తే, గిరిజనుల న్యాయమైన హక్కులను కాదని అధికారుల ఇష్టానుసారంగా వ్యవహరిస్తే, రాబోయే రోజుల్లో ఉధృత పోరాటానికి సిద్ధంగా ఉండాలి" అని గిరిజన నాయకులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకొని, ఐకెపి అధికారులను నియంత్రించి, పంచాయతీ చట్టాన్ని గౌరవించేలా చర్యలు తీసుకోవాలని గ్రామ గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు.




## రైతు దర్గయ్య కుటుంబానికి ఆర్థిక సాయం

**కూసుమంచి, మార్చి 02, మహా:** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర,ఆర్థిక భరోసా కల్పించి ఆత్మహత్య నివారణకు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంక్షేమ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తూరు అనంత రెడ్డి,విజ్ఞాన్ స్కూల్ అధినేత కొత్తా శ్రీనివాసరావు తెలిపారు.రిటైర్డ్ జస్టిస్ చంద్ర కుమార్ ఆదేశాల మేరకు రైతు సంక్షేమ సమితి ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం తురకగూడెం గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న రైతు బుర్ర దర్గయ్య (28) కుటుంబాన్ని ఆదివారం పరామర్శించి,పదివేల రూపాయల నగదును ఆర్థిక సాయంగా అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంట పండించడం కోసం తీసుకువచ్చిన అప్పుల వడ్డీ భారం భరించలేక బుర్ర దర్గయ్య ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని అన్నారు. బాలింతగా ఉన్న ధర్గయ్య భార్యకి మూడు నెలల పాప,ఏడు సంవత్సరాల బాలుడు ఉన్నారని,వారి ఆర్థిక పరిస్థితి చూసి చలించిన జస్టిస్ చంద్ర కుమార్ ఆత్మహత్య చేసుకున్న కుటుంబానికి ఆత్మస్థైర్యాన్ని కల్పించడం కోసం రైతు సంక్షేమ సమితి తరపున ఆర్థిక సాయం అందించారని వెల్లడించారు.భవిష్యత్ లోను సహాయ,సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు చెన్ను వెంకటరమణ,తెలంగాణ రైతు సంక్షేమ సమితి ప్రధాన కార్యదర్శి వంగూరి నరసింహ, ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్నాటి మల్లేష్,కన్నెబోయిన నరేష్, లింగయ్య,భారీ సురేష్, బుర్ర వెంకన్న, గురవయ్య, గోపి, బుర్ర మంగయ్య, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
3-3-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# కేసీఆర్ మంచి మనసు

## బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు డోకుపర్తి సుబ్బారావుకు కేసీఆర్ అండ

## ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న పార్టీ అధినేత



**ఖమ్మం - మహా:** ఖమ్మం జిల్లాకు చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఖమ్మం టౌన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు డోకుపర్తి సుబ్బారావు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం పార్టీ వర్గాలను కలచివేసింది.

### ఎర్రవెల్లిలో ప్రత్యేకంగా ఆహ్వానం

సుభారావు అనారోగ్య సమాచారం తెలుసుకున్న బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) ఆయనను ప్రత్యేకంగా ఎర్రవెల్లి ఫాంహౌస్‌కు ఆహ్వానించి, ఆరోగ్య పరిస్థితిని వివరంగా అడిగి తెలుసుకున్నారు.

### ఆర్థిక సహాయంతో అండగా కేసీఆర్

ఆరోగ్య సమస్యల నేపథ్యంలో వైద్య ఖర్చులు భారీగా ఉన్నందున, సుబ్బారావుకు రూ. 10 లక్షల ఆర్థిక సహాయాన్ని కేసీఆర్ స్వయంగా చెక్కు రూపంలో అందజేశారు. పార్టీకి ఆయన అందించిన సేవలను గుర్తుచేసుకుంటూ ధైర్యం చెప్పారు.

### సుబ్బారావు కుటుంబం కృతజ్ఞతలు

తనను ఈ సంక్షోభ సమయంలో ఆదుకున్న కేసీఆర్‌కు డోకుపర్తి సుబ్బారావు దంపతులు హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలో తన సేవలను గుర్తించినందుకు ఆనందం వ్యక్తం చేశారు.

### బీఆర్ఎస్ వర్గాల్లో హర్షాతిరేకాలు

పార్టీ సీనియర్ నాయకుడిని ప్రత్యక్షంగా పరామర్శించి ఆర్థిక సహాయం అందజేయడం పట్ల బీఆర్ఎస్ వర్గాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఖమ్మం జిల్లాలోనూ పార్టీ కార్యకర్తలు ఈ ఘటనను అభినందిస్తున్నారు.